# భానుడి ఉగ్రరూపం



హైదరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త : సూరీడు సుర్రుమంటున్నాడు. శుక్రవారం నిప్పులు కక్కాడు. ఉదయం నుంచే భగభగలతో భగ్గుమన్నాడు. నడినెత్తిపై తారెత్తించే ఎండతో పాటు వడ గాలులు నగరవాసులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. రోడ్డుపై వహనదారులు, చిరువ్యాపారులు తల్లడిల్లిపోయారు. ఇళ్లలో వేడి, ఉక్కపోత ఆందోళన కలిగించాయి. గత 25న ప్రారంభమైన రోహిణికార్తె ఈనెల 8న ముగియనున్న తరుణంలో ఎండలు మరింత దంచికొడుతున్నాయి. రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే గరిష్టంగా రెండు మూడు డిగ్రీలు అధికంగా పెరిగింది. శ/క్రవారం నగరంలో 42 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో మూడు రోజుల వరకు ఎండలు తీవ్రత ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే బయటకు రావాలని వాతావరణ శాఖ సూచించింది. అధిక వేడిమి కారణంగా వడదెబ్బ ముప్పు ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తప్పనిసరి అయితేనే బయటికి రావాలని సూచించింది.

హైదరాబాద్ వార్త





సచివాలయంలో పోలీసులు కవాతు

# నగరమంతా దశాబ్ది సంబురం

**ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు ■ ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ**





ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సచివాయంలో పుష్పగుచ్ఛం అందించి తెలంగాణ అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతున్న చీఫ్ సెక్రెటరీ శాంత కుమారి, డిజిపి అంజనీకుమార్

హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు నగర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఆఫీసులు,పలు విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సెక్రటేరియట్‌లో సిఎం కెసిఆర్ జెండా ఆవిష్కరణ చేయగా, గోల్కొండ కోట కేంద్రపర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగేఎల్బీస్టేడియంలో జరిగిన అవతరణ దినోత్సవ వేడుకల్లో శాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు. జిహెచ్‌ఎంసి ప్రధానకార్యాలయంలో మేయర్ విజయలక్ష్మి, అలాగే మెట్రో ప్రధాన కార్యాలయంలో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి జెండా ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా గత పదేళ్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గూర్చి నేతలు వివరించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు.

# కార్పొరేటర్ల ఎదురు తెన్నులు

## ఎన్నికై రెండున్నరేళ్లు అయినా.. పనులు చేయించుకోలేక పోతున్న కార్పొరేటర్లు

**ఏమైనా అవకాశం దక్కుతుందాని ఎదురు చూపులు**

**కార్పొరేటర్ల నిధులపై మాట తప్పిన ప్రభుత్వం**



హైదరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త : ఎన్నో ఆశలతో ఓటర్లు తమ నిర్ణయాన్ని తీసుకున్నారు. మరెన్నో ఆలోచనలతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన కార్పొరేటర్లు రెండున్నర ఏళ్ల కాలంగా తమకు చేయడానికి ఏమైనా అవకాశం దక్కుతుందా అని ఎదురుచూస్తున్నారు. కానీ, కార్పొరేటర్లకు అధికారులు కన్పిస్తే తమ వైపు చూసేవారు ఉండరేమో అనే భయమో, లేక ఎక్కడ అదుపు తప్పుతారో అనే చింతనో గాని కార్పొరేటర్లకు నిధులు కేటాయించేందుకు ఆసక్తి చూపడం లేదు. ఈ కారణంగా ప్రజా సమస్యలకు పరిష్కారం చూపలేక పోతున్నామనే అపరాద భావన స్థానిక ప్రజా ప్రతినిథుల్లో నెలకొంది ఉంది. తమ మీద నమ్మకంతో గెలిపించిన జనానికి ఏమి చేయలేక పోతున్నామని, అందుకే పీల్డ్‌కి వెళ్లి వారికి ముఖం చూపించడానికి కూడా సహించడం లేదు అని ఒక కార్పొరేటర్ తన ఆవేదన ను పంచుకు న్నారు. ప్రతి పనికి జిహెచ్‌ఎంసి జనరల్ బడ్జెట్ నిధులతో చేయించుకోలేక, ఎమ్మెల్యేకి ఇష్టమైతే తప్ప తమ సిఫార్సు లను పట్టించు కోవడం లేదని వాపోయారు. ఇలా మధనపడుతున్న వారి సంఖ్య తక్కువేమీ లేదు. అధికార, ప్రతిపక్ష పార్టీలు అనే తేడా లేకుండా అందరూ కార్పొరేటర్ల మధిలో ఇదేరకమైన ఆవేదన గూడుకట్టుకొని ఉంది.ఎన్నికలకు ముందు కార్పొరేటర్లకు నిధులను అందజేస్తాం అని చెప్పిన అధికార పార్టీ ఫలితాలు వెలువడి రెండు సంవత్స రాల ఆరు నెలలు పూర్తవుతున్నా, నిధుల ప్రస్తావన తేవడం లేదు. ఆశించిన ఫలితాలు రాబట్టలేకనే అనే కొందరి వాదన లో ఎంత మాత్రం నిజంలేదని అంతకు క్రితం టిఆర్ఎస్ సాధించుకున్న 99 మంది కార్పొరేటర్లను చూస్తే అర్థం చేసుకోవచ్చు. బల్దియా నుంచి వచ్చే ఆదాయంలో నుంచే కార్పొరేటర్ల నిధులు ఇవ్వడానికి నిబంధనలు ఉన్నా, దాన్ని అమలు చేయలేకపోతోంది అదే విమర్శ తీవ్రంగా వినిపిస్తోంది.

తమ డివిజన్లను గొప్పగా తీర్చిదిద్ది, సమాజంలో పేరు సాధించాలి అని ఎదురు చూస్తున్న కార్పొరేటర్లకు నిధుల లేమి ఆశనిపాతంగా మారుతోంది. ముఖ్యంగా ప్రతిపక్ష బిజెపి కార్పొరేటర్ల పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో 48 స్థానాలు గెలుచుకున్న అందులో ఒకరు మృతి చెందగా 5మంది కార్పొరేటర్లు గోడ దూకేశారు. ఇక మిగిలిన 42 మంది కార్పొరేటర్లు బిజెపిలో కొనసాగుతున్నా స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు నిధులు లేక ప్రజా సమస్యలకు పరిష్కారం చూపలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు నిధులు లేక, మరోవైపు ప్రజల్లో చులకన కాలేక జిహెచ్‌ఎంసి కార్పొరేటర్లు మానసికంగా నలిగిపోతున్నారు. అత్యవసర పనులను కూడా చేయించుకునే చొరవ చూపడానికి రాజకీయ అహంభావాలు అడ్డంకిగా పరిణమిస్తున్నాయి. ఇక ప్రతిపక్ష కార్పొరేటర్లతోపాటు అధికార బిఆర్ఎస్ కార్పొరేటర్ల పరిస్థితి కూడా అలాగే కనిపిస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలకు దగ్గరి పరిచయం ఉన్నవారు తప్ప ఇతర కార్పొరేటర్ల పరిస్థితి కూడా ఆలాగే ఉంది. ఇలా చూస్తూ చూస్తూ అప్పుడే రెండున్నరేళ్ల గడిచిపోవడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధుల్లో ఆవేదన, ఆందోళన పెరిగిపోతోంది. అయితే, నాణానికి రెండో వైపు అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. బడ్జెట్ లేదనే సాకులో జనం మీద పడి దోచుకుతింటున్న వారూ కొందరు బల్దియాలో ఉన్నారు. ఇంటి ముందు ఇసుక కనిపిస్తే వాలిపోయే యంత్రాంగాన్ని సమకూర్చుకొని కొందరు వసూళ్లకు తెగిస్తున్నారు. అధికారుల సాయంతో లేదా గ్రీవెన్స్ సెల్‌కి కంప్లెంట్ చేస్తూ బల్దియా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. అయితే బల్దియా కార్పొరేటర్లు అవినీతికి పాల్పడుతున్నా, ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలోకి వెళుతున్నా, దానికి ప్రభుత్వమే కారణమని పలువురు పేర్కొంటుండడం గమనార్హం.

## బోరబండ పోలీసు స్టేషన్ ప్రారంభం



బోరబండ పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎసిపి మోహన్‌కుమార్

యూసుఫ్‌గూడ, జూన్ 2, ప్రభాతవార్త : ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బోరబండ పోలీస్‌స్టేషన్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా బోరబండ పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం పంజాగుట్ట ఏసిపి మోహన్‌కుమార్ ఎస్సార్‌నగర్ సిఐ సైదులు, బోరబండ ఇన్స్‌పెక్టర్ రవి కుమార్‌లు పాల్గొన్నారు.ముందుగా జాతీయ జెండాను ఎగురవేశారు. బోరబండ ఇన్స్‌పెక్టర్‌గా రవి కుమార్, బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏసిపి మోహన్‌కుమార్ మాట్లాడుతూ బోరబండ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు గాను పోలీస్ సిబ్బంది అన్నివేళల అందుబాటులో ఉంటారని ఈపోలీస్‌స్టేషన్‌లో ఒక ఇన్స్‌పెక్టర్, 5మంది ఎస్సైలు, 12 మంది హెడ్ కానిస్టేబులు, 60మంది వరకు కానిస్టేబుల్‌లు, 12మంది హోమ్‌గార్డులు , బ్లూ గార్డ్సు పెట్రోలింగ్ వాహనాలు అందుబాటులో ఉంటాయన్నారు. అదేవిధంగా ఎఫ్పైఆర్‌లు ఇక్కడే నమోదు చేసి, కోర్టులో సంప్రదించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రహ్మత్‌నగర్ చౌరస్తాలో గతంలో జూబ్లీహిల్స్ ఔట్‌పోస్ట్‌గా ఉన్న ప్రాంతంలోనే మదురానగర్ పేరుతో ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటుచేశారు. ఈపోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా శ్రీనువాస్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పథాకాన్ని ఆవిష్కరించారు.

## సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



హైదర్షాకోట్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

నార్సింగి, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కార్పోరేషన్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డిల నేతృత్వంలో అవతరణ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తను రాజకీయంగా నష్టపోతానని తెలిసినా ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిందని గుర్తు చేశారు. అనేక ఒత్తిడులు, అవాంతరాలు సృష్టించినా మాట తప్పకుండా, మడమ తిప్పకుండా కోట్లాది మంది తెలంగాణ వాసుల స్వరాష్ట్ర కలను సోనియాగాంధీ, ఆనాటి కేంద్ర ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. తెలంగాణను ఇచ్చిన పార్టీ కాంగ్రెస్‌ను ఈ దఫా తెలంగాణలో అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. 9.ఏళ్ల కాలంలో సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంను అప్పుల కుప్పగా, అవినీతికి కేంద్రంగా మార్చారని ఆరోపించారు. బంగారు తెలంగాణ అంటూ పదే పదే చెబుతూ ప్రజలను మభ్య పెడుతున్నారని, ఒక్క కేసీఆర్ కుటుంబం మాత్రం బంగారు కుటుంబంగా మారిందన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు త్యాగం చేసిన వారి కుటుంబాలు రోడ్డుపాలైనా వారిని ఆదుకునే పని ఈ సర్కారు చేయడం లేదన్నారు. ఉద్యమ ద్రోహులను పక్కన చేర్చుకొని పదవులిచ్చి ఉద్యమకారులను తీవ్రంగా అవమానిస్తున్నారన్నారు. ప్రజలంతా చేయి చేయి కలిపి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో "చేయి" గుర్తుపై ఓట్లు గుద్దాలని, కాంగ్రెస్ పార్టీకి అధికారంను అప్పగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్ కుమార్, బీసీసెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, ఉపాధ్యఉలు సుదర్శన్ ముదిరాజ్, బోగాల శ్రీనివాస్, నాయకులు టింకురెడ్డి, విష్ణు, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## టాయిలెట్ వినియోగిస్తే డబ్బులు చెల్లించాల్సిందే..

**మెట్రో ప్రయాణికులకు షాక్**

హైదరాబాద్, జూన్ 2,ప్రభాతవార్త: ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు మరో షాక్ ఇచ్చారు. మెట్రో స్టేషన్లలో పబ్లిక్ టాయిలెట్లు ఉపయోగించే వారినుంచి యూజర్ ఛార్జీలు వసూలు చేయాలని నిర్ణయించారు. ఈచార్జీలను శుక్రవారం నుంచే అమలు చేయనున్నట్లు ప్రకటించారు. స్టేషన్‌లో టాయిలెట్ వాడకానికి రూ.5, యూరినల్ వాడకానికి రూ.2వసూలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కాగా ప్రస్తుతం కొన్ని మెట్రో స్టేషన్‌లో మాత్రమే పబ్లిక్ టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయి. ఇప్పటివరకు వాటిని ఉపయోగించినందుకు ప్రయాణికులకు ఎటువంటి చార్జీలు వసూలు చేయలేదు. కానీ ఇకపై వాటికి డబ్బులు వసూలు చేయనున్నారు. దీంతో ఇప్పటికే మెట్రో చార్జీల రాయితీల్లో కోతతో ఇబ్బందులు పడుతున్న లక్షలాదిమంది ప్రయాణికులకు తాజా నిర్ణయం మరింత భారం కానుంది.

## రాజ్యాధికారం కోసం బహుజనులు ముందుకు రావాలి: విజిఆర్ నారగోని



ఐక్యతను చాటుతున్న పార్టీ నాయకులు

సైఫాబాద్, జూన్ 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం కొన్ని కులాల గుప్పిట్లో ఉందని, సిఎం కెసిఆర్ పాలన రెండు అగ్ర కులాల పాలన, ధనిక వర్గాల పాలనగా మారిందని రాజ్యాధికార పార్టీ జాతీయ అధ్యక్షుడు విజిఆర్ నారగోని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకుని పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడిక్కడ 'రెండు అగ్రకులాల–కుటుంబం–డబ్బు రాజకీయాలను ఓడిద్దాం' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ కులాలు యావత్తు బహుజనులను రాజకీయ బానిసలుగా మార్చివేయబడ్డాయని ఆయన విమర్శించారు. ఇందుకు భిన్నంగా బహుజనులు ముందుకు రావాలని, రాజ్యాధికారాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కోట వెంకన్న మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇతర పార్టీలతో కలిసి రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలో పోటి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా కోట వెంకన్న, ఉపాధ్యక్షులుగా రాజమొగిలి, దేవరకొండ సతీష్, ప్రధాన కార్యదర్శులుగా ఆర్.రాజేందర్‌యాదవ్, ఐనవొలు మల్లికార్జునశర్మ, కార్యదర్శులుగా మురారి, రమేష్‌బాబు, జిహెచ్‌ఎంసి అధ్యక్షుడిగా పంపరి నరేందర్ నియమితులైనారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి సేవలు గొప్పవి

**గవర్నర్ తమిళిసై సౌందరాజన్**



గవర్నర్ తమిళిసై సౌందరాజన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న డా.లక్కరాజు నిర్మల

తార్నాక, జూన్ 2 ప్రభాతవార్త: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి సేవలు గొప్పవని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గవర్నర్ తమిళిసై సౌందరాజన్‌ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వైస్ చైర్మన్, అవాకేర్ పౌండేషన్ అధ్యక్షురాలు డా. లక్కరాజు నిర్మల మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సుభాకాంక్షలు తెలిపి ఆమె రచించిన ఆత్మీయ రత్నాల పుస్తకాన్ని గవర్నర్‌కు లక్కరాజు నిర్మల అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిదులు విజయ తదితరులు పాల్గొన్నారు.

## చార్మినార్ వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ



కార్యక్రమంలో పాల్గొన్న రాజీవ్‌గాంధీ సద్బావనాయాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్,కాంగ్రెస్ నాయకులు

చార్మినార్,జూన్ 2 ప్రభాతవార్త : రాజీవ్‌గాంధీ సద్బావనాయాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్ ఆధ్వర్యంలో శుక్రవారం చార్మినార్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవతరణ కార్యక్రమం జరిగింది. సమితి చైర్మన్ నిరంజన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి జాతీయ పతాకాన్ని ఎగురు వేశారు. కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఉద్యమం పాల్గొని ప్రాణాలు అర్పించిన వారికి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్, సయ్యద్ ముజాహుద్దీన్, పులిపాటి రాజేష్ కుమార్, మూసా కాశిం, తిరుపతి చందశేఖర్, హైదర్ జాఫర్, దినేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**చార్మినార్ నియోజకవర్గంలో..** చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.వెంకటేష్ ఆధ్వర్యంలో శు క్రవారం లాల్‌దర్వాజ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం జరిగింది.వెంక టేష్‌తో పాటు పలువురు నాయకులు కలిసి జాతీయ పతాకాన్ని ఎగురు వేశారు. అనంతరం తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె.సురేష్ బాబు,టి..చంద్రశేఖర్,మూసాకాశిం,హైదర్ జాఫ్రీ,నవీన్ కుమార్,కృష్ణ యాదవ్,వికాష్,రఘులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉండేలా ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



ఎర్రగడ్డ ప్రేమ్‌నగర్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, జూన్ 2, ప్రభాతవార్త : ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతిఒక్కరు ఎన్నో రకాల ఒత్తిడులకు గురవుతున్నారని వాటిన్నింటిని అధిగమించి ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు తగిన విధంగా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎర్రగడ్డ ప్రేమ్‌నగర్‌లో డాక్టర్ ఎమ్‌డి గాయత్రిదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెనరిక్ మందుల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేలా ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. మనం ప్రతిరోజు పీల్చే గాలి, త్రాగే నీరు, తీసుకునే ఆహారం అన్నింటిలల్లోను కలుషితం పెరిగిపోయిందని విపరీతమైన ఒత్తిడులకు లోనై మానసిక ప్రశాంతత లేకుండా ఒత్తిడులకు గురవుతున్నామని దీనితో వైద్యులను ఆశ్రయించడం జరుగుతుందని వీటిన్నింటిని అధిగమించేందుకు తగిన విధంగా జాగ్రత్తలు పాటించాలన్నారు. దేశ ప్రదాని నరేంద్ర మోదీ ప్రతి పేదవాడికి ఆరోగ్యంగా ఉండే విధంగా జనరిక్ మెడిసిన్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి నిరుద్యోగ యువత ఉపాది కోసం ఇలాంటి వ్యాపారాలను చేసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా పేదవాడికి మేలు జరిగేందుకు ఆయుష్మాన్ భారత్ పేరుతో సంవత్సరానికి రూ.5లక్షలు ఖర్చు చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయుష్మాన్ భారత్‌ను అమలు పరుచకుండా అడ్డు పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను బారతీయ జనతా పార్టీ తరపున గోల్కొండ కోటలో అట్టహాసంగా నిర్వహిస్తున్నామని ఎందరో త్యాగాలతో తెలంగాణ సాధించుకోవడం జరిగిందని వారిత్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించకుకోవాలన్నారు. ఈసందర్భంగా స్థానికంగా యువత మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బిజేపి పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో ఎమ్ ఆదిత్య, అసెంబ్లీ కన్వీనర్ కుంభాల గంగరాజు, లంకల దీపక్‌రెడ్డి, దర్శనం నాగేశ్వరరావు, నందికాశీ విజయ్‌కుమార్, కిలారి మనోహర్, ప్రేమ్‌కుమార్, అట్లూరి రామకృష్ణ, గూడురి శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది



1వ వార్డు బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, జూన్ 2 ప్రభాతవార్త: అన్నిదానాలో్ల కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ దేవీ నల్లపోచమ్మ దేవాలయంలో పృథ్వీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు బానుక మల్లికార్జున్, ఆలయ కమిటీ ప్రతినిధులు దుర్గయ్య, అజిత్ కళ్యాణ్, నర్సింగ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు బానుక మల్లికార్జున్, ఆలయ కమిటీ ప్రతినిధులు దుర్గయ్య, అజిత్ కళ్యాణ్, నర్సింగ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వైభవోపేతంగా ప్రారంభమైన తెలంగాణ దశాబ్ది నృత్యోత్సవాలు

రవీంద్రభారతి, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సాకారం ముందు కష్టాల సమస్యల కడలిలో కొట్టుమిట్టాడుతూ కరువు జిల్లాలుగా ఉన్న ఉమ్మడి 10లోని 9జిల్లాలు, నేడు సస్యశ్యామలంగా అన్నిరంగాల్లో అభివృద్ధి మార్గాన్న పయనిస్తున్నాయని, సుసంపాన్ని సాధిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శుక్రవారం రాత్రి తెలంగాణ దశాబ్ది నృత్యోత్సవం పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమాల ప్రారంభోత్సవానికి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, కళాకృష్ణ, సుధీర్‌రావు తదితర కళాకారులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి 3వారాల తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ తెలంగాణ దశాబ్ధి నృత్యోత్సవం పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని లాంఛనం ప్రారంభించి ప్రసంగించారు. ఈ మూడువారాలపాటు తెలంగాణ రాష్ట్రం సాకారం చేసుకొని ఘనంగా సాధించిన కార్యక్రమాలను మననం చేసుకొంటూ ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా ఉత్సవాలు జరుపుకొంటున్నామన్నారు. ఈ మూడువారాల ఉత్సవాలలో వివిధశాఖల వారు తమతమ కార్యక్రమాలను నిర్వహించుకొంటారని వివరించారు. అనంతరం నాట్యగురువులు కళాకృష్ణ, సుధీర్‌రావు నాట్యదర్శకత్వంలో తెలంగాణ దశాబ్ధి నృత్యోత్సవం పేరిట జయజయోత్సు తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక వైభవాలను కళ్లకుకట్టే నృత్యరూపకం, గోరీ ఆఫ్ తెలంగాణ రుద్రమ పేరిట నృత్యరూపకాలు అద్భుతం ప్రదర్శింపబడ్డాయి.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ అవిర్భావ దినోత్సవం



జెండాను ఆవిష్కరిస్తున్న బిజెపి శ్రేణులు

మూసాపేట, జూన్ 2, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఎల్లమ్మబండ, పాపిరెడ్డినగర్ డివిజన్ లో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి కొరదాల నరేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ళు నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ఉద్యమాన్ని కొనసాగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాల లో తెలంగాణ రాష్ట్రంలో నీళ్ళు కెసిఆర్ ఫామ్ హౌస్‌కి, నిధులు కెసిఆర్ ఇంటికి, నియామకాలు కెసిఆర్ కుటుంబానికి అంతటికి వచ్చాయి తప్పా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏమి రాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భ వించిన సమయంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఈ రోజు 5లక్షల కోట్ల అప్పుతో అప్పుల రాష్ట్రంగా మారిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మోసపూరితమైన ప్రాజెక్టు కాలేశ్వరం ప్రాజెక్టు అని కెసిఆర్ యొక్క కమీషన్ల కోసమే ఈ ప్రాజెక్టు నిర్మించారని పేర్కొన్నారు. వచ్చే సంవత్సరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడనున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిం చడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, జాతీయ నాయకులు రవీందర్‌రెడ్డి, స్రవంతి, అసెంబ్లీ కో కన్వీనర్ భూషణ్ చారి, సీనియర్ నాయకులు కేశవ్, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, ప్రధాన కార్యదర్శులు రాజిరెడ్డి, రాజు, మహిళా నాయకులు లత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఉల్లంఘన, పాస్టర్‌పై బెదిరింపులకు పాల్పడిన ఎంపిపై చర్యలు తీసుకోవాలి



పాస్టర్లపై బెదిరింపులకు పాల్పడిన ఎంపీ సోయం బాబురావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న ఇండియన్ బిలివర్స్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏఐఐసి దయాలసిస్ జాతీయ చైర్మన్ పార్టీబిషప్ హ్యారి సబాష్టియన్

యూసుఫ్‌గూడ, జూన్ 2, ప్రభాత వార్త : రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన, పాస్టర్లపై బెదిరింపులకు పాల్పడినందుకు ఎంపీ సోయం బాబురావుపై తక్షణ అనర్హద వేటు వేయాలని ఇండియన్ బిలీవర్స్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏఐఐసి దయాసిస్ జాతీయ చైర్మన్ పార్టీబిషప్ హ్యారి సబాష్టియన్ డిమాండ్ చేశారు. ఐబిటి జాతీయ కార్యాల యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాస్టర్ల తో పాటు ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆలియాబాద్ నియోజక వర్గానికి ప్రాతినిత్యం వహిస్తున్న పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఇటీవల చేసిన సంచలన వ్యాఖ్యలకు తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నామన్నారు. అతని ప్రకటనలు బారతదేశంలోని పాస్టర్లను బెదిరించడం, ఆదివాసి కమ్యూనిటీకి సహాయం చేయడాన్ని, వారిని ఆదుకునే వారిని కాల్చివేయాలనే తన ఉద్దేశాన్ని బహిరంగంగా ప్రకటించడం భారతరాజ్యాంగంలోని ఆర్టికల్ 25ను ఉల్లంగించడమే కాకుండా ప్రజాస్వామ్యం మత సామరస్యం, మత స్వేచ్చ, దెబ్బతీసేలా ఉందన్నారు. ఇటువంటి ప్రకటనలు ఆదివాసి సమాజంలో భయాన్ని కలిగంచడమే కాకుండా లౌకిక వాదం సమానత్వం పరస్పర గౌరవం పునాదులపై నిర్మించబడిన మన సమాజ నిర్మాణానికి గణనీయయమైన ముప్పును కూడా కలిగిస్తుందన్నారు. ఎంపీ స్వయం బాబురావుకు కల్పించిన బందోబస్తుతో సహ అన్ని అలవెన్సులు అధికారాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిషప్‌లు, నూనె వినోద్ కుమార్, బిషప్ ఎన్‌డి సునీల్ కుమార్, అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ తమ్మినేని సీతారాం వ్యాఖ్యలు అప్రజాస్వామికం

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ధర్నాచౌక్, జూన్ 2, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పై స్పీకర్ తమ్మినేని సీతారాం చేసిన వ్యాఖ్యలు అప్రజాస్వామికమైనవని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, ఆయన భద్రతా సిబ్బందికి బ్లాక్ కమాండర్లను తొలగించాలంటూ ఒక అత్యున్నత పదవిలో ఉన్న తమ్మినేని సీతారాం మాట్లాడటం విచారకరమని అన్నారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన మహానాడుకు ప్రజల నుండి వచ్చిన స్పందన చూసి తట్టుకోలేక చంద్రబాబునాయుడుపై కుట్ర పూరితంగా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## రేపు జరిగే లింగాయత్‌ల ర్యాలీని వ్యతిరేకిస్తున్నాం

**వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమన్వయ సమితి**



సమావేశంలో మాట్లాడుతున్న స్వామీజీలు

హైదరాబాద్, జూన్ 2,ప్రభాతవార్త: జూన్ 4న జరిగే లింగాయత్‌ల మహా ర్యాలీని తాము వ్యతిరేకిస్తున్నామని వీరశైవ లింగాయత్, లింగబలిజ సమన్వయ సమితి తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ముస్తపురే ,రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.మల్లికార్జున్ బర్మనితోపాటు సద్గురు సోమలింగ శివాచార్య మమాస్వామీజి, సంస్థాన్‌మట్ బిచ్కుంద ,వీరశైవ స్వామీజీలు, నాయకులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లింగాయత్ ర్యాలీ పేరుతో కొంతమంది రాష్ట్రంలోని లింగాయత్, లింగబలిజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్టానికి చెందిన వారు పాల్గొనడానికి సుముఖంగా లేకపోవడం కర్నాటక, మహారాష్ట్రలనుంచి ప్రజలను ఇక్కడకు తరలించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈర్యాలీ ఎందుకు నిర్వహిస్తున్నారో ఓబిసి కోసమా ..ప్రత్యేక ధర్మం కోసమా అనేది ర్యాలీ చైర్మన్ చినబస్వానంద స్వామి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## కెసిఆర్ తొమ్మిదేండ్ల పాలనలో కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి

**ఎడ్ల సుధాకర్‌రెడ్డి**



అంబర్‌పేట చే నెంబర్ చౌరస్తాలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి, గరిగంటి శ్రీదేవిరమేష్, దూసరి శ్రీనివాస్‌గౌడ్, జీవన్‌గౌడ్, పులి జగన్,నాగేష్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తు ఉండే విధంగా సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రణాళిక న త్ఫలితాలనిన్త్న్నాయని అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అంబర్‌పేట చే నెంబర్ చౌరస్తాలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఉనికి కోసమే బిజెపి పదరాని పాట్లు పడుతుందని ఎద్దేవాచేశారు. తెలంగాణ గురించి మాట్లాడే నైతికత కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేదని తేల్చి చెప్పారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో తొమ్మిదేండ్ల పాలనలో కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని వెల్లడించారు. కెసిఆర్ ప్రజారంజక పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతునాన నరని తెలిపారు. సంక్షేమ రంగంలో తెలంగాణ దేశానికి నెంబర్‌వన్‌గా నిల్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గరిగంటి శ్రీదేవిరమేష్, పులి జగన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, దూసరి శ్రీనివాస్‌గౌడ్, నాగేష్‌గౌడ్, జీవన్‌గౌడ్, కె.మురళీకృష్ణ, సుశీలారెడ్డి, విజితారెడ్డి, డాక్టర్ సులోచన, రాము, సిహెచ్ భగవాన్, రాజుగౌడ్, బివి రమణ, ఖలీద్ అమ్మద్, జెడి రాహుల్, ప్రసాద్, జనార్ధన్, చందర్‌చారి, దిలీప్‌కుమార్, నందు, కనకయ్య, మహేష్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వం అంతం-ప్రజల పంతం' అనే నినాదంతో ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

సైఫాబాద్, జూన్ 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలకు వ్యతిరేకంగా విద్యార్ధి జెఎసి మాజీ చైర్మన్, రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆనేక మంది కార్యకర్తలు నగరంలోని పలు ప్రాంతాలలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో భాగంగా నల్ల జెండాలను, నల్ల బెలూన్‌లను ఎగరవేశారు. ట్యాంక్‌బండ్ వద్దగల డా.బ.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్లబెలూన్‌లను ఎగరవేసిన డా.పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాలపై ఏర్పడిందని రాష్ట్రంలో విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందని, నిరుద్యోగులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కంటె ఎక్కువగా పెరిగారని, దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణి జరగలేదని, పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌ల గురించి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు. రాష్ట్రంలో పేదలు పేదలుగానే ఉండిపోవడానికి కారణం సిఎం కెసిఆర్, ఆయన కుటుంబమేనని విమర్శించారు. కెసిఆర్ రాష్ట్ర ప్రజల విశ్వసీయతను కోల్పోయారని, రాష్ట్ర ప్రజలు 'కెసిఆర్ ప్రభుత్వం అంతం-ప్రజల పంతం' అనే నినాదంతో వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దెదించి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.





ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న లాస్య నందిత, బోయిన్‌పల్లి బిఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, గజ్జెల నాగేశ్, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంద్భంగా బేగంబజార్ బిఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రేంసింగ్ రాథోడ్, మమత సంతోష్ గుప్తా





ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సామలహేమ, అంబేద్కర్ హాట్స్‌లో జాతీయ జెండా ఎగుర వేస్తున్న మన్నె క్రిషాంక్, కార్వాన్‌లో డివిజన్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన ఠాకూర్ జీవన్‌సింగ్





తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాల వేసిన మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, ప్రగతి నివేదిక బుక్‌లెట్‌తో ఎమ్మెల్యే కెపి వివేకానంద్, జర్నలిస్టులు, జాతీయజెండాను ఎగురువేసి వందనం చేస్తున్న వకుళాభరణం కృష్ణమోహాన్‌రావు, ఉపేంద్ర, కిషోర్‌గౌడ్, ఉద్యోగులు

# ఘనంగా తెలంగాణ అవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖైరతాబాద్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, పి.విజయారెడ్డి**

**ఖైరతాబాద్..** రాష్ట్ర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఖైరతాబాద్ లైబ్రరీ చైరస్తా తదితర ప్రాంతాలలో ఇటు ఎమ్మెల్యే దానం నాగేందర్, అటు కార్పొరేటర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డిలు వేర్వేరుగా వేడుకలను జరుపుకున్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ కోసం ఎంతో త్యాగం చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ అని అంటుండగా, ఇటు ఇచ్చింది తల్లి సోనియాగాంధీ అని పేర్కొంటున్నారు. ఇలా ఎవరికి వారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వారే కాకుండా బిజెపి, టిడిపి పార్టీల వారు ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రముఖులు, నేతలు, స్థానికంగా నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, పలు సేవా కార్యక్రమాల, స్వచ్ఛంద సంస్థల వారు ప్రబృతులు పాల్గొన్నారు.

**తెలంగాణ ఆవిర్భావంతోనే అభివృద్ధి : మర్రి రాజశేఖర్ రెడ్డి**

**కంటోన్మెంట్..** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్య మంత్రి కేసిఆర్ సారథ్యంలోనే కనీ,వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చెందిందని, అదే విధంగా సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బోయిన్‌పల్లి బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆయన ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, మాజీ బోర్డు సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్, బిఆర్ఎస్ నేతలు పెద్దాల నరి సింహ్మా, పిట్ల నాగేశ్, ముప్పిడి మధుకర్, అరుణ్ యాదవ్,ప్రభుగుప్త, సంతోష్ యాదవ్, దాసరి కర్ణకుమార్, ప్రవీణ్ యాదవ్, రాజు సింగ్,రావుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్యాంప్ వద్ద ఘనంగా ఆవిర్భావ వేడుకలు : లాస్య**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గృహ లక్ష్మి కాలనీలోని దివంగత ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ కార్పొరేటర్ ఎమ్మెల్యే సాయన్న కూతురు జాతీయ జెండాను ఎగరవేసి బైక్ ర్యాలీ నిర్వహించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-అప్షన్ సభ్యుడు నరి సింహ్మా ముదిరాజ్, బోయిన్‌పల్లి మార్కెట్ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి, డైరెక్టర్లు బి.నారాయణ, దేవులపల్లి శ్రీను, సుబ్రమణ్య స్వామి దేవాలయం చైర్మన్ సి.సంతోష్ యాదవ్, బిఆర్ఎస్ నేతలు పెద్దాల నర్సింహ్మా,పనస సంతోష్, తేజ్‌పాల్, కిరణ్,పెంట శ్రీహరి, నాగినేని సరిత, భవానీ, పిట్ల నాగేశ్, అశోక్, నవీన్, జోడి బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

**సికింద్రాబాద్..** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సీతాఫల్‌మండి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్ సామలహేమ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా తెలంగాణ ప్రభుత్వం 21 రోజుల పాటు నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. వారి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని, వారి ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సాధన దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆమర వీరులకు నివాళులు అర్పించారు. ఉద్యమకారులకు కార్పొరేటర్ సన్మానం జరిపారు. ఈ కార్యాక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బన్సీలాల్‌పేట్‌లో..** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బన్సీలాల్‌పేట్ దేవినగర్‌లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనలో కేసీఆర్ ప్రాణాలను లెక్కచేయకుండా ఆమరణ నిరాహారదీక్ష జరిపారని, ఎందరో ప్రాణత్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం సాకారమైందని అన్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుకోడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈకార్యాక్రమంలో కుమార్‌యాదవ్, దయానంద్, అమృతమ్మ, కౌసల్య, అంబిక, నిమ్మ నాగలక్ష్మీ, అరుణలు పాల్గొన్నారు.

**అంబేద్కర్ హాట్స్‌లో జాతీయ జెండాను ఎగుర వేసిన మన్నె**

**బేగంపేట..** తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వార్డు 3లోని అంబేద్కర్ హాట్స్‌లో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిషాంక్ జాతీయ జెండాను ఎగుర వేసారు. ఈ కార్యక్రమంలో అశోక్, వెంకట్, కనక సుందర్, గురవయ్య, బాలరాజు, అంజి, మోని, రఘు, సాయి, రాజు పాల్గొన్నారు.

**స్వామి రామానంద తీర్థలో దశాబ్ది ఉత్సవాలు**

**బేగంపేట..** బేగంపేట బ్రాహ్మణవాడీ లైన్ నెంబరు 9లో ఉన్న స్వామి రామానంద తీర్థ మెమోరియల్‌లో సురభి సోలార్ డైరెక్టర్ శేఖర్ మారంరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. గడచిన నెల రోజుల నుంచి స్వామి రామానందతీర్థలో నెల రోజుల పాటు నిర్వహించిన వేసవి శిక్షణా శిభిరం జూన్ 2వ తేదీన ముగింపు కార్యక్రమం తో ముగిసింది. ఈ శిక్షణలో చిత్రలేఖనము, సంగీతం, యోగా, మరియూ నృత్యంలో చిన్నారులకు శిక్షణ ఇచ్చారు. నెల రోజుల పాటు జరిగిన కార్యక్రమం ముగింపు జరిగిం ది. ఈ సందర్భంగా సురభి సోలార్ డైరెక్టర్ శేఖర్ మారంరాజు మాట్లాడుతూ వేసవి శిక్షణాలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లలు శిక్షణ పొందిన పలు సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించారు. చిన్న వయసులో నేర్చుకునే అంశాలలో ఆయా రంగంలో రాణించేందుకు దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వాసుకి దేవీ, ఎస్సార్ టీఎమ్‌సీ ఇంచార్జి అరుణ శ్రీ పాల్గొన్నారు.

**నిజాంపేట్..** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరుల స్థూపం వద్ద నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం 9ఏళ్ళలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. తెలంగాణ ప్రజల కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణారావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పేట్‌బషీరాబాద్..** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ విలేఖరులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9ఏళ్ళలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రూ.6వేల కోట్లతో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి నివేదిక బుక్‌లెట్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు లో జర్నలిస్టులు ముఖ్య పాత్ర పోషించారని, జర్నలిజం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

**అశోక్‌నగర్ చౌరస్తాలో అవతరణ దినోత్సవ వేడుకలు**

**చిక్కడపల్లి..** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవ వేడుకలు అశోక్‌నగర్ చౌరస్తాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎం.ఎన్.శ్రీనివాసరావు, రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సుదేష్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

**వైభవంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు**

**నాంపల్లి..** తెలంగాణ రాష్ట్ర దశామ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేటి నుండి 22వరకు 3వారాలపాటు అంగరంగ వైభవంగా జరుపుకొంటున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగింది. ప్రభుత్వంలోని అన్ని శాఖలు, రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో ఆయా ప్రాంత ప్రజాప్రతినిధులు, మంత్రుల సమక్షంలో నిర్వహించుకొంటున్న ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ కార్యాల యంలో కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు సభ్యులు సిహెచ్.ఉపేంద్ర, కె.కిషోర్ గౌడ్ తదితర అధికారులతో జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్రం 10ఏళ్లలోనే ఊహించని రీతిలో ప్రగతిని సాధించిందని, ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు చరిత్రలో మరుపురాని మధురఘట్టంగా నిలుస్తాయన్నారు.



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

**పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో :** నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ప్రాంగణంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ విశ్వవిద్యాలయ వివిధ విభాగాల పీఠాధిపతులు, శాఖాధిపతులు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులతో కలిసి జాతీయ పతాకావిష్కరణ కావించి తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో అస్థిత్వం కోసం దశాబ్దాలపాటు శాంతియుత పోరాటంచేసి సాధించుకొన్న తెలంగాణ రాష్ట్రం పురోగమనం వైపు పరుగుతెడుతుందని అన్నారు.

**జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవాలు**

**చిక్కడపల్లి..** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్ ఆవరణలో జిహెచ్ఎంసి సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ శ్రీనివాస్, ఏఎంఓహెచ్‌లు డాక్టర్ మైత్రేయి, జాకీర్, ప్రవీణ్‌చంద్ర, టౌన్ ప్లానింగ్ ఏసీపీ మంజులా సింగ్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు. ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**మెహిదీపట్నం..** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్వాన్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం కార్వాన్‌లోని పలు పార్టీల నాయకులు జాతీయ జెండాలను ఎగురవేసి కేక్‌లను కట్ చేశారు. లక్ష్మీనగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్వాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాదన కోసం కేసీఆర్ పార్టీని స్థాపించి అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాదన అమరుల త్యాగాలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల భాస్కర్, పట్లూరి రఘు, శ్రీదర్‌సాగర్, వినయ్, శశికుమార్, వినోద్, రుషేల్, ప్రశాంత్, సుమన్ తదితరులున్నారు.

**లక్ష్మీనగర్ చౌరస్తాలో..** గుడిమల్కాపూర్ డివిజన్ లక్ష్మీనగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాదనలో అమరుల త్యాగాలు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమాలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రెడ్డి, రామారెడ్డి, మల్లిఖార్జున్, మాధవరెడ్డి, కిషన్‌సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**లంగర్‌హౌస్‌లో..** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు లంగర్‌హౌస్‌లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల కృష్ణ, బి-బ్లాక్ అధ్యక్షులు చంటిబాబు పాల్గొన్నారు.

## నేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతు దినోత్సవం

దుండిగల్, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజు భౌరంపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘంలో రైతుదినోత్సవం వేడుకలను ఉదయం 9గంటలకు నిర్వహించనున్నట్లు వ్యవసాయ అధికారి మాధవరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజాప్రతినిధులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, ఫాక్స్ చైర్మన్, డైరెక్టర్లు హాజరుకానున్న ఈవేడుకలకు నియోజకవర్గం పరిధిలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఉద్యమకారులను ప్రభుత్వం గౌరవించాలి : హరినాథ్ గౌడ్

చాంద్రాయణగుట్ట, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులను గుర్తించి గౌరవించాలని తెలంగాణ ఉద్యమకారుడు గడ్డమీది హరినాథ్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ సందర్భంగా హరినాథ్ గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం సాధనలో వందలాది మంది అమరులైయారని, ఎంతో మంది అక్రమ కేసులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి ఈ నెల 22వ తేది వరకు జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ఉద్యమకారులను గుర్తించి ఒకరికి ఉద్యోగంతో పాటు గౌరవించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బిఆర్ఎస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం : పుస్తె శ్రీ కాంత్



కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీకాంత్

చార్మినార్, జూన్ 2 ప్రభాతవార్త : బిఆర్ఎస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ సందర్భంగా శుక్రవారం ఆయన పురానాపూల్‌తో పాటు పలు ప్రాంతాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నిరంతరం రాష్ట్రాభివృద్ది కోసం పాటు పడుతున్నారని తెలిపా రు. బిఆర్ఎస్ నాయకులు కృష్ణ గౌడ్, సందీప్‌గౌడ్, పవన్‌రెడ్డి, సాయి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికే జనార్దన్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ కార్యక్రమం జరిగింది. డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలు వురు నాయకులు కలిసి జాతీయ పతాకాన్ని ఎగురు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేవలం ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబం మాత్రమే బాగు పడిందని తెలిపారు. బిజెపి నాయకులు ఎ.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్. మురళీధర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, మన్మోహన్ రెడ్డి శ్రీ కాంత్‌రెడ్డి, కె.బాబు, రామారావు, బి.రామకృష్ణ, ప్రభుదాస్, రమేష్, వినాష్, రాజ్‌కుమార్ తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామ్‌నగర్ అమరవీరుల స్థూపం వద్ద అవతరణ దినోత్సవాలు

చిక్కడపల్లి, జూన్ 2 ప్రభాతవార్త: రామ్‌నగర్ చౌరస్తాలో అమరవీరుల స్థూపం వద్ద స్థానిక బిఆర్ఎస్ డివిజన్ పూర్వ అధ్యక్షుడు రేషం మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ

దుండిగల్, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు దుండిగల్ పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పుర పాలక సంఘం ప్రాంగణంలో చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అక్కడే ఉన్న అమరుల స్తూపం వద్ద అమరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకెళ్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కమీషనర్ సత్యనారాయణరావు, తహాసీల్దార్ పద్మప్రియ, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మహేందర్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, భరత్‌కుమార్, సాయియాదవ్, వనతబుచ్చిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎంఇవో ఆంజనేయులు, మేనేజర్ సునంద, ఆర్‌వో శ్రీహరిరాజు, ఏఈ ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**తహసీల్ కార్యాలయంలో..** తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా గండిమైసమ్మ-దుండిగల్ తహసీల్ కార్యాలయం ప్రాంగణంలో తహసీల్దార్ పద్మప్రియ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో నాయబ్‌తహసీల్దార్ సుధాకర్, ఆర్ఐ శ్రీలక్ష్మి, ఆగస్టిన్, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబర్‌పేట్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

**హాజరైన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



అంబర్‌పేట్‌లో జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జూన్ 2,ప్రభాతవార్త: రాష్ట్ర అవతరణ వేడుకలను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అంబర్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే కాలేరు అవతరణ ఉత్సవాలను ప్రారంభించి,జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆలీకేఫ్ చౌరస్తా, గోల్నాకలోని డీమార్ట్, అంబర్‌పేట్‌లోని రెడ్‌బిల్డింగ్, నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ చౌరస్తా కాచిగూడలోని లింగంపల్లి చౌరస్తాలో జరిగిన వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ ప్రజల్లో ఉద్యమ ఆకాంక్షను రగిలించి, అలుపెరగని పోరాటం చేశారని చరిత్ర చూడని ఉద్యమంలో అనేక పోరాటాలు త్యాగాలతో మనమందరం తెలంగాణ సాధించడం జరిగిందన్నారు. రాష్ట్ర అవిర్భవించి 9ఏళ్ల/ పూర్తయి దశాబ్దంలో అడుగు పెడుతున్న సందర్భంగా ప్రజందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈవేడుకల్లో కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో దివ్యాంగులకు వేగేశ్న వరాలు

నాంపల్లి, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గత 35 సంవత్సరాలుగా దివ్యాంగులకు ఎనలేనిరీతిలో అద్భుత మానవీయకోణంలో సేవలందిస్తున్న వేగేశ్న ఫౌండేషన్, కుంట్లూరు రంగారెడ్డి జిల్లా తమ సేవలను ఇకముందు రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేయనున్నట్లు వేగేశ్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, వంశీ సంస్థల అధినేత డా. వంశీ రామరాజు, ఫౌండేషన్ చైర్‌పర్సన్ శైలజ సుంకరపల్లి మీడియాకు తెలిపారు. శారీరక దివ్యాంగులైన పిల్లలు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో ఉచితంగా విద్యను నేర్పించడం, అవసరమైన వారికి ఫిజియోథెరఫీ, సర్జికల్ కరెక్షన్స్, కృత్రిమ అవయవాలు ఏర్పాటు వంటి ఎన్నో సౌకర్యాలను వేగేశ్న కల్పిస్తుందని పేర్కొన్నారు. అంతేకాక మానసిక దివ్యాంగ పిల్లలకు కూడా ఉచిత సేవలందిస్తామని, రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో చదువుకుంటున్న దివ్యాంగులైన విద్యార్థులకు కావాల్సిన పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. సహకారం పొందదలచుకొన్న ఆయా దివ్యాంగులు జూన్ 12వ తేదీ తర్వాత వేగేశ్న చైర్‌పర్సన్ శైలజ సుంకరపల్లి, కుంట్లూరు, రంగారెడ్డిజిల్లా, పెద్ద అంబర్‌పేట మున్సిపల్ పరిధి వారిని సంప్రదించవచ్చునని వంశీరామరాజు తెలిపారు.

## దశాబ్ది ఉత్సవాలకు వ్యతిరేకంగా ఒయులో నల్ల బెలూన్లతో నిరసన



నల్లబెలూన్లతో నిరసన చేస్తున్న మిడతనపల్లి విజయ్

తార్నాక, జూన్ 2 ప్రభాతవార్త: దశాబ్ది ఉత్సవాలకు వ్యతిరేకంగా ఓ.యూలో జేఏసీ చైర్మన్ మిడతనపల్లి విజయ్ ఆధ్వర్యంలో నల్లబెలూన్లతో నిరసన చేశారు. ఓ.యూలో పోలీసులు నిరసన కారులను అడ్డుకొని పిఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. దగా పడ్డ తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం సరికాదన్నారు. ప్రతుకు తెలంగాణ కావాలని ప్రజలు కోరుకుంటుంటే రాష్ట్రాన్ని బార్ల తెలంగాణగా మార్చారని ఆరోపించారు.నిరుద్యోగులను పట్టించుకోని తెలంగాణలో ఉత్సవాలు ఎందుకని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ యాదవ్, బోరెల్లి సురేష్, గంటెపంగు నాగరాజు, దాత్రిక స్వప్న, ఈశ్వర్, దేవేందర్, చందర్ నాయక్, మోహన్ నాయక్, దశరతథ్ నాయక్, ఎం.ప్రసాద్, నక్క మహేష్, గణేష్, నరేష్, కిరణ్, రేవంత్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్లకు గంట లెక్క కాకుండా.. నెల చొప్పున జీతాలు ప్రకటించాలి

**మంత్రి సబితను కోరిన నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్**



మంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నీల వెంకటేష్

హైదరాబాద్, జూన్ 2,ప్రభాతవార్త: త్రిసభ్య కమిటీ ద్వారా ఎంపికైన డిగ్రీ కాలేజీల గెస్ట్ లెక్చరర్లకు 2023-24 అకాడమిక్ సంవత్సరానికి రెన్యూవల్ చేయాలని అలాగే వారికి గంట చొప్పున కాకుండా నెలచొప్పున ఏకీకృతంగా జీతాలు ఇవ్వాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కోరారు. ఈమేరకు మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నీల వెంకటేష్ మాట్లాడుతూ 2016-17 విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు సెమిస్టర్ విధానం డిగ్రీ కాలేజీల్లో ప్రవేశపెట్టారని అప్పటి నుంచి గెస్ట్ లెక్చర్లకు గంటకు 390 చొప్పున నెలకు 32గంటలకు మాత్రమే చెల్లిస్తున్నారన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 132 డిగ్రీ కళాశాలల్లో 1940మంది గెస్ట్ లెక్చర్లు ఈజీతం చాలాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సిఎం కెసిఆర్,మంత్రి సబితాఇంద్రారెడ్డి సంబంధిత ఐఎఎస్ అధికారులు చొరవ తీసుకని అధ్యాపుకులను న్యాయం చేయాలని వెంకటేష్ కోరారు.

## తెలంగాణ ప్రగతి శీల రాష్ట్రంగా ఎదిగింది: ప్రకాశ్‌గౌడ్



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిన దశాబ్ది కాలంలోనే తెలంగాణ ప్రగతి శీల రాష్ట్రంగా ఎదిగిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి చౌరస్తా మైపిల్ హోటల్ ఆవరణతో పాటు పలు ప్రాంతాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన జాతీయ జెండాను ఎగురువేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి,పలుకు చెరువు మహేష్, కార్పొరేటర్ అర్చన,కొలన్ సుభాష్‌రెడ్డి, వెంకటేష్,రాఘవేందర్ యాదవ్,అడికె అర్జున్,టి.ప్రేమ్‌గౌడ్,పడమటి శ్రీధర్మాండ్డి,మిద్దెల సురేందర్‌రెడ్డి, శ్రవన్,పెండ్యాల సాయి మాలిక్, గుమ్మడి కుమార్,వెంకటష్,సూర్యం,లక్ష్మీరాజ్,ఎల్లప్పలు పాల్గొన్నారు.

## నాలాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : సిఈఓ మధుకర్ నాయక్



పికెట్ నాలాను పర్యవేక్షిస్తున్న సిఈఓ మధుకర్ నాయక్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, నళిని కిరణ్ తదితరులు

కంటోన్మెంట్,జూన్ 2 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 4వ వార్డులోని పికెట్ రైల్వే కాలనీ,ఎల్.ఐసీ కాలనీ, బూసరెడ్డి గూడ, జూబ్లీ బస్‌స్టేషన్ వెనుక భాగం పరిసర ప్రాంతాలో ల్లని నాలాల పరివాహక ప్రాంతాలను బుధవారం కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు నళిని కిరణ్, పాండు యాదవ్, బోర్డు శానిటరీ సూపరిండెంట్ ఎం.దేవేందర్, ఇంజనీర్లు బాలక్రిష్ణ, జిష్ణులతో కలిసి నాలాలను పర్యవేక్షించారు. బారీ వర్షాలు వచ్చినప్పుడు వరదనీటి ప్రవాహానికి బస్తీలు ముంపునకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుఉల ముప్పిడి మధుకర్, పనసన శ్రీకాంత్, ప్రవీణ్ యాదవ్, కాలనీ అధ్యక్షుడు దుబ్బాక కిషన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకంచేస్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగేశ్ ముదిరాజ్

చిక్కడపల్లి, జూన్ 2 ప్రభాతవార్త: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేష్ మూదిరాజ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనేతలు రాజు, రాములు, పర్వవతాలు, శ్రీనివాస్, సాయి, ఆనంద్, మధు, సీనియర్‌నేతలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రధాత సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగిందని, తెలంగాణ తల్లి సోనియమ్మమను ఏనాటికి మరువదని అన్నారు.

## లింగాయత్‌ల మహార్యాలీలో ఎవరూ పాల్గొనవద్దు

ధర్నాచౌక్, జూన్ 2, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ చైర్మన్ మాడపు వీరమల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కవాడిగూడలో విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం లింగాయత్ మహార్యాలీ పేరుతో నిర్వహిస్తున్న ర్యాలీలో లింగాయత్‌లు ఎవరూ పాల్గొనవద్దని తెలిపారు. కర్నాటక, మహారాష్ట్రాలలో కొంతమంది లింగాయత్‌లు స్వతంత్ర ధర్మం ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ నిర్వహించి అల్లర్లు సృష్టించటానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. లింగాయత్ సమాజం మధ్య బేధాభిప్రాయాలు సృష్టించి, మన ఐక్యతను విడగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. అధికార ప్రభుత్వం లింగాయత్‌ల అభివృద్ధికి సహకరిస్తుందని, లింగాయత్‌లను ఓబీసీలుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నామని పేర్కొన్నారు.

## రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది: మహాలక్ష్మీ ఆరోపణ



జాతీయ జెండాకు వందనం చేస్తున్న మహాలక్ష్మీరామన్ గౌడ్

హైదరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త: సకల జనులు పోరాడి సాధించకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆరోపించారు. అప్పులు చేసి కట్టడాలు చూపించి ఇదంతా అభివృద్ధి అంటే ఏలా ? అని ఆమె ప్రశ్నించారు. అప్పులు తీరనప్పుడే అభివృద్ధి చెందినట్లని, అప్పులు ఎప్పటికి తీరుతాయో తెలియని పరిస్థితి ఉందని ఆమె ఎద్దేవ చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లో జాతీయ జెండాను ఎగరవేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. అప్పుల తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటర్లు తగిన గుణపాఠం చెప్పి బిజెపికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు రామన్‌గౌడ్, ఓబిసి నాయకులు వేణుగోపాల్‌యాదవ్, అనిల్‌ముదిరాజ్, జాకీహుస్సేన్, మహేష్, సందీప్, ప్రవీణ్, వేణుగౌడ్, హితేష్, సోను, పురుషోత్తం, శారద, పూజా, సుజాత, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఆరోగ్యవంతులుగా చేద్దాం: మనోజ్‌రెడ్డి పిలుపు




జాతీయ జెండాను ఎగరవేస్తున్న డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త: సుల్తాన్‌బజార్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆరోగ్య కే ంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడానికి అందరం కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ నర్సు బాయ్, స్టాఫ్ నర్సులు కీర్తిలత, ఎఎన్ఎంలు ఇందిరా, రాధ, పద్మ, సుహాసిని, జయ, సునీత, అశావర్కర్లు మాధవి, పుష్ప, అమరావతి, అనురాధ, లలిత, ఉమా, శ్రీదేవి, సబితా, జమున, లావణ్య, ఆఫ్టోమెట్రిస్ట్ రాజు, డిఇఒ ఉషా, అమ్రిన్ పాల్గొన్నారు.



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంధ్భంగా గోషామహాల్ బిఆర్ఎస్ ఇంచార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్ గన్‌పార్కు వద్ద అమరవీరులకు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట బిఆర్ఎస్ ఇంచార్జి వ్యాస్ బిలాల్ పాల్గొన్నారు

# సోనియాగాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్ర సాకారం

**నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్‌కుమార్‌యాదవ్**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ధర్నాచౌక్, జూన్ 2, ప్రభాతవార్త: కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్‌కుమార్ యాదవ్ గుర్తు చేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఇందిరాపార్కు చౌరస్తాలో ముషీరాబాద్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల బలిదానాలకు చలించి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన సోనియాగాంధీ కృషితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజలు సోనియాగాంధీ చేసిన మేలు మరచిపోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్‌లు కల్పనాయాదవ్, వాజిద్‌హుస్సేన్, నాయకులు వి.డి.కృష్ణ, మేడి సురేష్, పాశం అనిల్‌కుమార్ యాదవ్, గుర్రం శంకర్, లక్ష్మణ్, అంజి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజనులకు సామాజిక న్యాయమేది..?

**వద్లమూరి కృష్ణస్వరూప్ ఆరోపణ**



అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రదర్శన చేస్తున్న కార్యకర్తలు

సైఫాబాద్, జూన్ 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో దళితులకు సామాజిక న్యాయం అందడం లేదని, దళితులపైన ఆదిపత్య కులాలు, దాడులు, అత్యాచారాలు అధికమైనాయని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, జాతీయ ప్రజాస్వామిక లౌకిక కూటమి (ఎన్‌డిఎస్‌ఎఫ్) జాతీయ కన్వీనర్ వద్దమూరి కృష్ణస్వరూప్ ఆరోపించారు. చివరికి ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం, పోలీస్, కోర్టులు సైతం దళితులకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను శుక్రవారం సాయంత్రం డిబిపి, ఎన్‌డిఎస్‌ఎఫ్ ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించాయి. ఈ సందర్భంగా కృష్ణస్వరూప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో తమ బ్రతుకులు మారతాయని అనుకున్న దళిత బహుజనులకు విద్రోహమే జరిగిందని, సకల సామాజిక రంగాలలో అన్యాయం, ద్రోహమే జరిగిందని, తెలంగాణ అకాంక్షలు నేరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాక వల్ల రెండు, మూడు కులాలు దోరలు, పటేళ్ళు, కరణాలు వంటివారు బాగుపడ్డారని, మేజారిటి దళిత బహుజన కులాలు, జాతులకు అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బీరం సతీష్‌కుమార్, ఇటుకల గణేష్, మద్దెల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం



బోయిన్‌పల్లి 119 డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట, జూన్2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సావాలలో భాగంగా ఓల్డ్‌బోయిన్‌పల్లి 119 డివిజన్ లో రూ 1,29,50,000లు పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పోరేటర్ ముద్దం నర్సింహా యాదవ్‌తో కల్సి ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని స్వర్గధామ నగర్ సీసీలో రోడ్లు, వల్లభనగర్ సీసీరోడ్,ఫాతిమా మజిద్ అస్మత్ పేట,మనోసర్వర్ అపార్ట్‌మెంట్ దగ్గర డ్రైనేజ్ రైట్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు.కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేసామన్నారు. డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్‌బోయిన్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్,కర్రె జంగయ్య యాదవ్,ఇజాజ్,మన్నె ఉదయ్ యాదవ్,గడ్డం నర్సింగరావు,బుర్రి యాదగిరి,బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాంగీర్ భాయ్,ఎస్టీసెల్ అధ్యక్షుడు కమల్ ఖధీర్ చారి పోచయ్య,గణేష్, ఉదయ్, బాలరాజ్, జెజె శివ ప్రశాంత్, శశికళ, సంతోషి, ఉమా రోజా దేవి, సుమా పద్మలత, పద్మక్క,నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బండ్లగూడ కార్పొరేషన్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద తెలంగాణ ఆవిర్భావ వేడుకలను జరుపుకుంటున్న పాలకవర్గం, అధికారులు

నార్సింగి, జూన్ 2 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్పోరేషన్ కార్యాలయం వద్ద డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, కార్పోరేటర్లతో కలిసి మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ జాతీయ గీతాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అందరూ జై తెలంగాణ... జైజై తెలంగాణ... అంటూ నినదించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోనే అతి తక్కువ వయసున్న తెలంగాణను సీఎం కేసీఆర్ తన పరిపాలనా దక్షతతో దేశానికే దిక్సూచిగా మార్చారని తెలిపారు. పారిశ్రామిక, ఐటీ, మెడికల్, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాలలో అగ్రగామిగా నిలిపారన్నారు. ఆసరా పించన్లు, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్లు ఇలా అనేక సంక్షేమ పతకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని వివరించారు. సీఎం సహాయ నిధితో నిరుపేదలంతా కార్పోరేట్ వైద్యంను పొందుతున్నారని తెలిపారు. ఇలా ఏ రంగంలో చూసినా తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందని, దీనికి మనమంతా గర్వపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పోరేటర్లు చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, సాగర్‌గౌడ్, అస్లాం, నాయకులు జగదీష్, పాపయ్య యాదవ్, గోపాల్ ముదిరాజ్, నాగరాజు, పాండు, ఖాజా, రజాక్, వెంకటేష్, సాయిబాబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో రాష్ట్ర అవతరణ వేడుకలు



చాంద్రాయణగుట్ట, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పాతబస్తీలో శుక్రవారం వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఘనంగా నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ కార్యాలయం, జలమండలి కార్యాలయం, మండల కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ పార్టీల నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్, ఫలక్‌నుమా ఏసిపి కార్యాలయంలో ఏసిపి జహంగీర్, బండ్లగూడ మండల కార్యాలయంలో తహసీల్దార్ చంద్రకళ, ఫలక్‌నుమా, శాలిబండా, ఛత్రినాక, చంద్రాయణగుట్ట, బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఉప్పుగూడ డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రాజు, ఉప్పుగూడలో శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉదయ్ కుమార్, సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న జూనియర్ కళాశాలలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కళాశాల సిబ్బంది

తార్నాక, జూన్ 2 ప్రభాతవార్త: తార్నాకలోని వెంకన్న జూనియర్ కళాశాలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ కె. భిక్షపతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భిక్షపతి, ప్రిన్సిపల్ కె.రాంబాబు అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం మలివిడతే ఉద్యమాల గురించి విద్యార్థులకు విరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ భిక్షపతి మాట్లాడుతూ విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యనందిస్తూ వారి భవితకు పెద్ద పీటవేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజేష్, కాలేజ్ అడ్మిన్ సునీల్ కుమార్, నీట్ ఐఐటి అధ్యాపకులు ఆర్కెపాండే, జి.గౌరవేంద్ర సింగ్, పృష్టి, యశస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త : కాటేదన్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 3వ తేదీ శనివారం ఉదయం 7.30 గంటలు నుంచి 9 గంటలు వరకు కాటేదన్ 1,5 ఫీడర్ల పరిధులలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు కాటేదన్ అసిస్టెంట్ ఇంజనీరు సంజీవయ్య తెలిపారు.

## మైనర్ బాలికపై అత్యాచారం.. మైనర్ బాలుడు అరెస్ట్

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త : ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ మైనర్ బాలుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన ఓ పేద కుటుంబం బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి మైలార్‌దేవ్‌పల్లిలో నివాసం ఉంటున్నారు. కాగా మైనర్ బాలిక తల్లిదండ్రులు ఓ బిస్కెట్ కంపెనీలో పని చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వీరికి 14 సంవత్సరాల వయస్సు బాలిక ఉంది. ఇంటి ప్రక్కనే ఉన్న ఓ మైనర్ బాలుడు గురువారం రాత్రి మైనర్ బాలికను బెదిరించి అత్యాచారం జరిపాడు. అత్యాచారానికి పాల్పడ్డ మైనర్ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్నారుల కోసం గేమింగ్ జోన్

హైదరాబాద్, జూన్ 2,ప్రభాతవార్త: చిన్నారుల క్రీడల కోసం మావెన్ ఫన్ సంస్థ ఆధ్వర్యంలో అతిపెద్ద గేమింగ్ జోన్ ఏర్పాటు చేశారు. శుక్రవారం నార్సింగిలో జరిగిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు తూళ్ల విజయేందర్‌గౌడ్ గేమింగ్ జోన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ముంబై, ఢిల్లీ, పూణే నగరాలకు ధీటుగా హైదరాబాద్ నగరం గేమింగ్ జోన్‌లో దూసుకుపోతుందన్నారు. తాము ఏర్పాటు చేసిన గేమింగ్‌జోన్‌లో ఫన్‌గేమ్స్ మాత్రమే కాకుండా పిల్లల మేధోశక్తిని పెంచేవిధంగా జ్ఞానాన్ని, కొత్త విషయాలను నేర్చుకునే విధంగా గేమ్స్ డిజైన్ చేసినట్లు తెలిపారు. నగరవ్యాప్తంగా త్వర లోనే మరిన్ని గేమింగ్ జోన్‌లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని విజయేందర్‌గౌడ్ పేర్కొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT SECUNDERABAD**

**O.P.No.8 of 2023**

**Between:**

Smt. Purumandla Rama Rathnamma and others ...Petitioners

And

1. The Branch Manager, Union Bank of India, Alwal Branch.
2. All concerned ... Respondents

To

All concerned ... Respondent No.2

**NOTICE**

Take notice that the Petitioners have filed the above O.P. for grant of succession certificate in respect of the Savings Bank account of the deceased, Smt. Yalala Balamma U/s. 373 of Indian Succession Act against you (All concerned) and Respondent No. 1 before the above Hon'ble Court and the same is posted on **09.06.2023** for your appearance, Make it convenient to appear on **09.06.2023 at 10:30 a.m.** before the above Hon'ble Court either in person or through an Advocate, failing which the matter will be decided as per material available on record.

//BY ORDER//

**Sd/-**
**M/s.G. Randeep Raj**
**Syed. Asadullah**
**T. Alekhya**
**Advocates**
Plot No.12, Sripuri Colony, Kakaguda, Karkhana,Secunderabad - 500 015, Telangana State.
**Cell No.9705099599, 9849975957**

**IN THE COURT OF VII ADDITIONAL JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS, AT HYDERABAD.**

**OS No. 957/ 2020**

Between:-

**Canara Bank,** Mojam Jahi Market Branch, represented by its Branch Manager Sri K. Babu Rao, Mozam Jahi Market Branch, Hyderabad. **...Plaintiff**

AND

**Farhat Ali Farooqui** **...Defendants.**

To

**Farhat Ali Farooqui,**
S/o. Mohammad Ali, Age: 50 years, Occ: Business, R/o. H.No.10-2-56/102/1, Street No.5, Fallahat, Himayath Nagar, HYDERABAD-68

Take notice that, plaintiff bank filed case for recovery of money against you being borrower and said case posted on **05-06-2023** for your appearance, therefore you both attend before Hon'ble VII ADDITIONAL JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS, AT HYDERABAD, on **05-06-2023 at 10-30 A.M** personally or through counsel if you failed to appear on said date matter will be heard and decided exparte.

(By the Ordr of Hon'ble Court)

**KAJA SREENIVASA RAO**
**ADVOCATE.**
H.No.11-2-22/A, Seethphal Mandi, Adjacent to ICICI ATM, SECUNDERBAD-500061.
Date: 02-06-2023, HYDERBAD.

# అమరుల త్యాగం చిరస్మరణీయం : మంత్రి సబితాఇంద్రారెడ్డి



అమరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**ఎల్.బి.నగర్, జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అమరులు చేసిన త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై అమరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమరల త్యాగం వృధాగా పోదని వారి ఆశయాలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అధికారికంగా పండుగలా నిర్వహిస్తుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో పాలన సాగుతోందని ఆమె తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్క అధికారి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హరీష్, సిపి చౌహన్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగారపు దయానంద్‌గుప్తా, జడ్పీ చైర్మన్ తీగల అనితరెడ్డి, పోలీసులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**సరూర్‌నగర్, జూన్ 2 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా జిల్లెలగూడ సంద చెరువు కట్టపై ఉన్న అమరవీరుల స్థూపంవద్ద తెలంగాణ అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, కార్పొరేషన్ ఎస్‌ఇ ఆంజనేయులు, డిఇఇ గోపినాథ్, ఎఇఇ శ్రీనివాసులు, మేనేజర్ నూకల వెంకట్‌రెడ్డి, ఆర్‌ఓ అంజన్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**సరూర్‌నగర్, జూన్ 2 ప్రభాతవార్త:** నాదర్‌గుల్‌లోని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ పలువురు నాయకులతో కలిసి భారతమాత, అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాభిషేకం చేసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్లు బంగారు అనితారాణి ప్రభాకర్, గూడెపు ఇంద్రసేన, సొసైటీ డైరెక్టర్లు పెత్తుల్ల పుల్లారెడ్డి, తోట ప్రతాప్‌రెడ్డి, నాయకులు తర్రె మల్లేష్ యాదవ్, ఏనుగు రాంరెడ్డి, మంత్రి మహేష్ ముదిరాజ్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ సొసైటీలో ఘనంగా వేడుకలు

**సరూర్‌నగర్, జూన్ 2 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లోనున్న భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి పాలకవర్గ సభ్యులు, అధికారులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పెత్తుల్ల పుల్లారెడ్డి, తోట ప్రతాప్‌రెడ్డి, తిరుపతి గిరిరాజ్, మేనేజర్ పిండి నారాయణరెడ్డి, రైతులు జెనిగె నర్సింహ యాదవ్, మర్రి మధుసూదన్‌రెడ్డి, మర్రి కొండల్‌రెడ్డి, తీగల చెన్నారెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ ఉత్సవాలు



జాతీయ జెండాను ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ అనురాధ తదితరులు

**తుర్కయంజాల్, జూన్ 2 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ దిక్సూచిగా నిలిచిందని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకల్లో భాగంగా తుర్కయంజాల్ రైతు సేవా సహకార బ్యాంకులో జాతీయ జెండాను సత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ సస్యశ్యామలంగా వెలుగొందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, సంఘ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సంఘ సెక్రటరీ వై.రాందాస్, ప్రమీల రాణి, సబ్యులు లక్ష్మారెడ్డి, బలదేవరెడ్డి పాల్గొన్నారు.

**తుర్కయంజాల్ కార్యాలయంలో...** తుర్కయంజాల్ పురపాలకసంఘ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్లు కౌశిక్ ఐలయ్య, రామావత్ కళ్యాణ్ నాయక్, కొత్తకుర్మా మంగమ్మ శివకుమార్, కుంట ఉదయశ్రీగోపాల్‌రెడ్డి, గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్, నక్క శివలింగంగౌడ్, పుల్ల గుర్రం కీర్తన విజయానంద్ రెడ్డి, కార్యాలయ అధికారులు, ప్రవీణ్, ప్రశాంత్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ : చెకొలేకార్



సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న చెకొలేకార్ శ్రీనివాస్

**మలక్‌పేట, జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ అని మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, టిపిసిసి కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెకొలేకార్ ఆధ్వర్యంలో సలీంనగర్ చౌరస్తావద్ద జాతీయ జెండా ఎగురవేసి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి గాంధీభవన్‌కు తరలి వెళ్లారు. రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమంలో సూర్యప్రకాష్, యాదిలాల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రైతు దినోత్సవం నిర్వహించాలి

**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 2 ప్రభాతవార్త :** జూన్ 3 వ తేదిన 11 గంటలకు నిర్వహించబోయే రైతు దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా రైతుబంధు చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. రైతుబంధు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి, మండల రైతుబంధు కోఆర్డినేటర్ కందాల బలదేవ్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రేపు నిర్వహించబోయే రైతు దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్నదాతలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పాల్గొని సిఎం కెసిఆర్ అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు పూజారి చక్రవర్తిగౌడ్, ఉపాధ్యక్షులు రాజారామ్, అధికార ప్రతినిధి చెరుకు భాస్కర్ గౌడ్, గుండె రవీందర్, నాయకులు శ్రీనివాస్ గౌడ్,బాబు, మైలారం మహేందర్, పాండి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఘన సన్మానం : మైనంపల్లి



జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తదితరులు

**మల్కాజిగిరి, జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్ అద్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్యఅతిధిగా హాజరై జండా ఆవిష్కరణ చేసి ఉద్యమకారులను సన్మానించారు. అదే విధంగా మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో జెండా విష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీత రామూయాదవ్, మీనా ఉపేందర్‌రెడ్డి, నాయకులు రామూయాదవ్, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు,సత్యమూర్తి, పివి సత్యనారాయణ, సూరి, గుండా నిరంజన్, సిద్దిరాములు, మోహన్‌రెడ్డి, సంతోష్ రాందాస్, భాగ్యనంద్‌రావు, కృష్ణగౌడ్, సత్తయ్య, బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లు నిధులు నియామకాలెక్కడ: యశ్వాల్‌గౌడ్

**ఎల్.బి.నగర్, జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి తొమ్మిదేళ్ల పూర్తయినప్పటికీ రాష్ట్రంలో నీళ్ల నిధులు నియామకాలు ఎక్కడ జరగలేదని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు బోల్గం యశ్వాల్‌గౌడ్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షుడు కాటా దాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణలో ఉపాధిలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమంలో బిజెపి డివిజన్ మాజీ అధ్యక్షుడు కాటా అశోక్‌గౌడ్, కిరణ్ కుమార్, రాజేందర్, కుల్‌కర్ని, అశోక్, భాస్కర్‌గౌడ్, అరుణ్‌సింగ్‌ఠాగూర్, సంప్రీత్, యశ్వంత్, విష్ణు, మల్లికార్జున్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**మల్కాజిగిరి, జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి సత్య సాయి సేవా సమితి మల్కాజిగిరి ఏ.వి.స్వామి ఆధర్యంలో వికలాంగులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగా విజయ్ కుమార్ హాజరయ్యారు. ఏ.వి.స్వామి, దుర్గ ప్రసాద్, కనకదుర్గ, ప్రసన్న, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్, మహిళ అధ్యక్షురాలు ఎన్.శాంతాబాయి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. సేవా సమితి వారు వికలాంగుల కోసం అనేక కార్యక్రమాలు చేస్తుంటారని వారు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు



కర్మన్‌ఘాట్‌లో కేకు కట్ చేస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు



బిఆర్‌ఎస్ జండాను ఎగురవేస్తున్న ముద్రబోయిన శ్రీనివాసరావు

**సైదాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్‌లో తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని బైరామల్‌గూడ, కర్మన్‌ఘాట్, చంపాపేట చౌరస్తాలలో బిఆర్‌ఎస్ నాయకులు నల్ల రఘుమారెడ్డి, గజ్జెల మధుసూధన్‌రెడ్డిలు జాతీయ జండా, బిఆర్‌ఎస్ జండాలను ఎగురవేసి కేక్ కట్ చేశారు. అ ంతకు ముందు ప్రొఫెసర్ జయ శంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్, సుంకోజు కృష్ణమాచారి, బిసి జెఎసి చైర్మన్ ఓరుగంటి వెంకటేషం, తలారి సత్య ప్రకాష్, అంజిరెడ్డి, శేఖర్‌రెడ్డి, జగదీష్, కొండ యాదగిరి, తిరుమలేష్, సురేందర్‌రెడ్డి, బొంబాయి, రోజారెడ్డి, అనసూయ, మాధవి, వసంత, ఇందిర, రమాదేవి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

**లింగోజిగూడ డివిజన్‌లో...** లింగోజిగూడ డివిజన్‌లోని లిబర్టీ చౌరస్తాలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జండాను, బిఆర్ ఎస్ జండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్‌రెడ్డి, ఉప్పల శ్రవణ్‌కుమార్ గుప్తా, పగిడిమర్రి తిలక్‌రావు, నర్రె శ్రీనివాస్, రాకేష్ ఠాగూర్, వన్నపోల్ల పార్వతి, శ్రీధర్, ఇంద్రాజీ, భాస ్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యపురిలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న రామ్మోహన్‌గౌడ్, జిన్నారం విట్టల్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభాత్‌నగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ పాల్గొని తెలంగాణతల్లి విగ్రహానికి నివాళులర్పించి జెండా ఆవిష్కరించి ఉద్యమకారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాతనాయక్, చంపాపేట మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, డాక్టర్ బి.విజయరంగా, శోభారాణి, పావని, కోతి నర్సిరెడ్డి, పూర నర్సింహ గుప్తా, త్రివేది, రాపోలు సుధాకర్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జి.సతీష్ యాదవ్, పంగ శ్యామ్‌కుమార్, పవన్‌కుమార్, గట్టు శ్రీనివాస్, రమణారెడ్డి, ఎనగంటి సుధాకర్, మోతె నాగరాజు, కట్టా ఈశ్వరయ్యగౌడ్, మొగుళ్ల జగన్ మోహన్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు



జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జూన్ 2 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, నాయకులు రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, నవారు మల్లారెడ్డి, తూళ్ళ నరహరిగౌడ్, పుట్టగళ్ళ జగనన్, టేకుల సుధాకర్ రెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, మల్గా రి శ్రీధర్‌రెడ్డి, అమృతానాయుడు, తూళ్ళ సునీతగౌడ్, కందకట్ల కృష్ణారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## టికెఆర్ కాలేజీలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు



జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న తీగల కృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 2 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మేడిబౌలిలోని టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నగర మాజీ మేయర్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ తీగల కృష్ణారెడ్డి కాలేజీ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో అమర వీరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కార్యదర్శి తీగల హరినాథ్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డమీది లక్ష్మీనర్సింహారెడ్డి, పలువురు ప్రిన్సిపాళ్ళు, హెచ్‌ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవీమాత వార్షికోత్సవ వేడుకలు

**వనస్థలిపురం, జూన్ 2 ప్రభాతవార్త :** వనస్థలిపురం, సచివాలయనగర్‌లోని శ్రీ విజయ గణపతి పంచముఖి ఆంజనేయస్వామి సహిత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి అష్టమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా టూరిజం కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ జయరాములు, ఫౌండర్ ఛైర్మన్ చింతల రవికుమార్ గుప్త, లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తడకమళ్ల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీకి రుణపడి ఉండాలి: యెల్మేటి



సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి రాష్ట్రానిచ్చిన యుపిఎ మాజీ ఛైర్‌పర్సన్, ఎఐసిసి అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉండాలని టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 వసంతాలు పూర్తి చేసుకొని 10వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ మండలంలోని మల్లాపూర్‌లో ర్యాలీ నిర్వహించి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అహ్మద్ బామ్, వంగేటి మధుసూదన్‌రెడ్డి, నున్నా నాయక్, సాయిగౌడ్, నాగేశ్, సల్మాన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎల్‌బినగర్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



బిజెపి కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న సామ రంగారెడ్డి, నాయకులు



శ్రీకాంత్‌చారి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కొప్పుల, జక్కిడి తదితరులు

**మన్సూరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ బిజెపి డిప్యూటి ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్ చౌరస్తాలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాంపల్లి రామేశ్వర్, కవిత, మాదవి, శంకరయ్య, ముత్యంరెడ్డి, యాంజాల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో...** మన్సూరాబాద్‌డివిజన్ బిఆర్‌ఎస్‌అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీకార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచబోయిన జగదీష్‌యాదవ్, జక్కిడి రఘువీర్‌రెడ్డి, రాంకోటి, రఘుమారెడ్డి, నర్సింహగౌడ్, యాదగిరి, బాలరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి కార్యాలయంలో...** బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బినగర్‌లోని పార్టీ కార్యాలయంలోఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన సామ ఘనంగా అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణరెడ్డి, కృష్ణంరాజు, నూతి శ్రీనివాస్, రవిశంకర్, కృష్ణవేణి, మల్లేష్‌గౌడ్, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**జక్కిడి ఆధ్వర్యంలో...** ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బినగర్ చౌరస్తాలో అమరుడు శ్రీకాంత్‌చారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జి భాస్కర్‌యాదవ్, సతీష్‌రెడ్డి, భరత్‌యాదవ్, నర్సింహారెడ్డి, గాందీనాయక్, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దశాబ్ది ఉత్సవాలు : ఎమ్మెల్యే



జెండాకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించుకుందామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్‌బినగర్ సర్కిల్ కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరించాలన్నారు. వృద్ధులు, వితంతువులకు, ఒంటరి మహిళలు, దివ్యంగులకు పింఛన్లు, 58, 59 జీఓ క్రింద ప్రభుత్వ స్థలంలో ఇండ్లు కట్టుకున్న వారికి రెగ్యులరైజ్ చేయడం, కళ్యాణలక్ష్మి, షాధిముబారక్ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపకమిషనర్లు మారుతిదివాకర్, హరికృష్ణయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న మదన్‌బాబు

**సైదాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిబ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆమిందాల మదన్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మదన్ మాట్లాడుతూ తెలంగాణా ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందన్నారు. తెలంగాణాను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలకు, బిజెపి చేస్తున్న మతతత్వ రాజకీయాలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ధనుంజయ, వినోద్ కుమార్, అనూప్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమంకోసం సిఎం కెసిఆర్ కృషి



జెండా ఎగురవేస్తున్న ఆజం అలీ, సునరితారెడ్డి, అజిత్‌రెడ్డి తదితరులు



జెండా ఎగురవేస్తున్న ఛైర్మన్ వాసుదేవరెడ్డి, ఎండి శైలజ



జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, జూన్ 2 ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ ప్రజల సంక్షేమంకోసం ఎంతో కృషి చేస్తున్నారని మలక్‌పేట నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఇంఛార్జి ఆజం అలీ పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆజంపుర బిఆర్‌ఎస్ కార్యాలయంవద్ద జాతీయ జెండా ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో భూమేష్, నక్క అమరేందర్‌గౌడ్, లాయఖ్ అలీ, వంజరి ప్రవీణ్‌కుమార్, సాయ భువనేశ్వరి, శ్రీధర్‌రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**సునరితారెడ్డి ఆధ్వర్యంలో..** మూసారాంబాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి అజిత్‌రెడ్డిల ఆధ్వర్యంలో శాలివాహననగర్ పార్కు, అంబేద్కర్‌నగర్‌లలో జరిగిన కార్యక్రమంలో ఆజం అలీ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లూరి రఘునందన్‌రెడ్డి, సామ ప్రభాకర్‌రెడ్డి, భూమేష్, ధర్మరాజు, గౌర శశిధర్, పవన్, శ్రీధర్‌రావు, రమేష్, బట్టు దాసురావు తదితరులు పాల్గొన్నారు.

**వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో...** మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల కార్పొరేషన్ వదద్ద ఛైర్మన్ వాసుదేవరెడ్డి జెండా ఎగరవేసారు. కార్యక్రమంలో ఎండి శైలజ, అధికారులు రాజేందర్, సుభాష్, లక్ష్మికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

**సలీంగనర్‌లో...** మూసారాంబాగ్‌డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ అమరవీరులను మరవద్దని వారి త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారిని స్మరించుకుంటూ తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, గౌర దేవేందర్, కొప్పుల దినేష్,యాదగిరి సురేందర్, కొంగ ప్రవీణ్, గణేష్, లక్ష్మణ్, సందీప్, అంబాబాయ్, గాయత్రి, తులసి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్‌లో ఘనంగా దశాబ్ది వేడుకలు



జాతీయ జెండాను ఎగురవేస్తున్న అరవింద్‌రెడ్డి తదితరులు



జాతీయ జెండా, బిఆర్‌ఎస్ జెండాను ఎగురవేస్తున్న లక్ష్మీప్రసన్న

**వనస్థలిపురం, జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని శ్రీ సిద్ది వినాయక హిల్స్ కాలనీ సామనగర్ చౌరస్తాలో డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణా దశాబ్ది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ కర్నాటి అనిల్ కుమార్‌చౌదరి, నాయ కులు రాపోలు తిరుమలేశ్, కొంగరి మహేష్, గంగం శివశంకర్, సువర్ణారెడ్డి, నిర్మలాదేవి, వరలక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో...** దశాబ్ది వేడుకల్లో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని ఎస్‌కెడినగర్‌చౌరస్తాలో ఉద్యమకారుడు నిమ్మల గిరీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ పాల్గొని జాతీయ, బిఆర్‌ఎస్ జెండాలను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు నక్క వెంకటస్వామియాదవ్, సరస్వతి, మహబూబ్‌అలీ, పారందస్వామి తదితరులు పాల్గొన్నారు.